News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 01 | సంచిక :328 | ఖమ్మం | ఆదివారం,జనవరి 7, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# ఫార్ములా-ఈ రేసు రద్దు..

## రేవంత్ ప్రభుత్వంపై ఘాటుగా స్పందించిన కేటీఆర్

**హైదరాబాద్ లో జరగాల్సిన ఫార్ములా-ఈ రేసు రద్దు**

**రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పందన రాలేదన్న నిర్వాహకులు**

**కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న దుర్మార్గమైన, తిరోగమన నిర్ణయమన్న కేటీఆర్**



సీకే న్యూస్ హైదరాబాద్ :హైదరాబాద్ లో వచ్చే నెల జరగాల్సిన ఫార్ములా-ఈ రేసు రద్దయిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడం వల్లే రేసును రద్దు చేసినట్టు నిర్వాహకులు వెల్లడించారు. రేసు రద్దుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందిస్తూ... రేవంత్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఇది నిజంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న దుర్మార్గమైన, తిరోగమన నిర్ణయమని ఆయన అన్నారు. హైదరాబాద్ ఈ-ప్రిక్స్ వంటి ఈవెంట్ లు హైదరాబాద్ తో పాటు దేశం బ్రాండ్ ఇమేజ్ ను పెంచుతాయని చెప్పారు. ఇండియాకు

వివరాలు 2లో..

## హైదరాబాద్ తరహా అభివృద్ధి

# రాష్ట్రమంతా జరగాలి

**3 వేల ఎకరాలకొక ఫార్మా విలేజ్ ఏర్పాటు**

**సీఐఐ ప్రతినిధులతో సీఎం రేవంత్ వెల్లడి**

**వెల్‌స్పన్ చైర్మన్ గోయెంకాతోనూ భేటీ**

సీకే న్యూస్ హైదరాబాద్ : హైదరాబాద్ తరహాలో రాష్ట్రమంతటా 2050 నాటికి అభివృద్ధి జరగాలనే లక్ష్యంతో 'మెగా మాస్టర్ పాలసీ'ని రూపొందిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. "తెలంగాణ ప్రాంతంలో 1994 నుంచి 2004 వరకు పరిశ్రమల అభివృద్ధికి అనుసరించిన ఫార్ములా ఒకలా ఉంది. 2004-14 మరో మెట్టుకు చేరుకుంది. రాబోయే రోజుల్లో ఇది అత్యున్నత దశకు చేరుకోవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం" అని వ్యాఖ్యానించారు. శనివారం ఆయన సచివాలయంలో భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) ప్రతినిధులతో సమావేశమాయ్యారు. ఈ సందర్భంగా భవిష్యత్ ప్రణాళికలు, పారిశ్రామిక రంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వబోయే ప్రాధాన్యతలను వివరించారు. "పరిశ్రమల అభివృద్ధికి, పెట్టుబడులను ఆహ్వానించడానికి రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ఫ్రెండ్లీ పాలసీని అనుసరిస్తోంది. పారిశ్రామిక అభివృద్ధి




విషయంలో అపోహలు, అనుమానాలకు తావు లేదు. పారిశ్రామికవేత్తలు తెలంగాణలో పెట్టే ప్రతి పైసా పెట్టుబడికి రక్షణ కల్పిస్తాం" అని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రజల సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల ప్రయోజనాలకే పెద్దపీట వేస్తుందనే ఆలోచనలకు భిన్నంగా.. తమ ప్రభుత్వం కొత్త పాలసీని అనుసరిస్తోందని వివరించారు.
హైదరాబాద్

వివరాలు 2లో..

## 'ప్రజాపాలన'కు 1.25 కోట్ల దరఖాస్తులు!

**ఇందులో ఐదు గ్యారెంటీలకే 1.05 కోట్లు**

**చివరిరోజు అందినవి మొత్తం 16.90 లక్షలు**




సీకే న్యూస్ హైదరాబాద్ : రాష్ట్రంలో వివిధ పథకాల కోసం ఆశావహుల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన-అభయహస్తం కార్యక్రమం ముగిసింది. గతేడాది డిసెంబరు 27న ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా.. చివరిరోజైన శనివారం నాటికి మొత్తం 1,25,84,383 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో ఐదు గ్యారెంటీల కోసం 1,05,91,636 రాగా.. ఇతరత్రా వాటి కోసం 19,92,747 దరఖాస్తులు వచ్చాయి. ఇక చివరి రోజు ఐదు గ్యారెంటీల కోసం 12,53,235 దరఖాస్తులు, ఇతర అప్లికేషన్లు 4,37,043 రాగా మొత్తం కలిపి 16,90,278

వివరాలు 2లో..

## భారత అంతరిక్ష రంగంలో ఇది చారిత్రాత్మక ఘట్టం



- లగ్రాంజ్ పాయింట్ కక్ష్యలోకి ప్రవేశించిన ఆదిత్య ఎల్-1
- సూర్యుడిపై పరిశోధనల కోసం గతేడాది ఇస్రో ప్రయోగం
- 127 రోజుల ప్రయాణించి లగ్రాంజ్ పాయింట్-1 ను చేరుకున్న ఆదిత్య

వివరాలు 2లో..

## వచ్చేనెల నుంచి జనంలోకి కేసీఆర్

**అభివృద్ధి చేసినా దుష్ప్రచారం వల్లే ఓడాం**

**వడ్ల పైసలు, రైతుబంధు ఖాతాల్లో పడలేదు**

**ఏడాదిలో ప్రజా తిరుగుబాటు వస్తదేమో: హరీశ్**



వివరాలు 2లో..

## ఇందిరమ్మ రాజ్యం తీసుకువస్తామని హామీ ఇచ్చాం

- ఖమ్మం జిల్లాలో ప్రజాపాలన - అభయహస్తం కార్యక్రమంలో పాల్గొన్న భట్టి
- ఇందిరమ్మ రాజ్యం దిశగా అడుగులు వేస్తున్నామన్న ఉప ముఖ్యమంత్రి
- సంపదను సృష్టించి పేదలకు పంచుతామని వెల్లడి



వివరాలు 2లో..

## మున్సిపల్ కార్మికుల మెజారిటీ డిమాండ్లకు అంగీకరించాం

- ఏపీలో 12 రోజులుగా సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులు
- ఇప్పటికే కార్మికులతో రెండు పర్యాయాలు చర్చలు జరిపిన ప్రభుత్వం
- నేడు మరోసారి సమావేశం
- మున్సిపల్ కార్మికులు వెంటనే సమ్మె విరమించాలన్న మంత్రి బొత్స
- ప్రస్తుత వేతనానికి మరో రూ.6 వేలు కలిపి ఇస్తామని వెల్లడి



సీకే న్యూస్ హైదరాబాద్ :ఏపీలో పట్టణ ప్రాంతాల పారిశుద్ధ్య కార్మికులు 12 రోజులుగా సమ్మె చేస్తున్న సంగతి తెలిసిందే. మున్సిపల్ కార్మికులతో ఇప్పటికే పలుమార్లు చర్చలు జరిపిన రాష్ట్ర ప్రభుత్వం నేడు మరోసారి వారితో సమావేశమైంది. ఈ సమావేశం అనంతరం మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ, మున్సిపల్ కార్మికుల మెజారిటీ డిమాండ్లను అంగీకరించామని తెలిపారు. మున్సిపల్ కార్మికులకు వివిధ కేటగిరీల కింద జీతాలు ఉన్నాయని, ప్రస్తుతం ఇస్తున్న వేతనానికి మరో రూ. 6 వేలు కలిపి ఇస్తామని బొత్స వెల్లడించారు. విధుల్లో మరణించినవారి కుటుంబాలకు రూ. 7 లక్షల

వివరాలు 2లో..

# అంగన్ వాడీల సమ్మెపై ఎస్మా

**ఏపీ ప్రభుత్వ సంచలన ఉత్తర్వులు**

**అత్యవసర సర్వీసులలోకి చేర్చుతూ నిర్ణయం**

**గత నెల వేతనంలోనూ కోత విధించిన సర్కారు**

**వర్కర్లు, హెల్పర్లకు రూ.3 వేలు తగ్గించి చెల్లింపు**




సీకే న్యూస్ హైదరాబాద్ :ఆంధ్రప్రదేశ్ లో సమ్మె చేస్తున్న అంగన్ వాడీలపై జగన్ సర్కారు ఉక్కు పాదం మోపింది. ఎస్మా చట్టం ప్రయోగించింది. అంగన్ వాడీలను ఎమర్జెన్సీ సర్వీసులలోకి చేర్చి, ఆరు నెలల పాటు సమ్మెలు, నిరసనలు నిషేధమంటూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు శనివారం జీవో నెం.2 విడుదల చేసింది. గడిచిన 26 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్ వాడీ వర్కర్లు, హెల్పర్ల వేతనాల్లోనూ ప్రభుత్వం కోత విధించింది. సమ్మెలో ఉన్న కాలానికి సంబంధించి వేతనం కట్ చేసింది. నెలనెలా వర్కర్ల ఖాతాలో

వివరాలు 2లో..

## టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు: ఏడుగురికి నాన్ బెయిలబుల్ వారెంట్




సీకే న్యూస్ హైదరాబాద్ :టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసులో 7 మంది నిందితులపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది నాంపల్లి కోర్టు. శుక్రవారం( జనవరి5) నిందితులను ఎగ్జామినేషన్ కొరకు హాజరు కావాలని కోర్టు ఆదేశించగా.. నిందితులు హాజరు కాలేదు. కోర్టు ఆదేశాలను బేఖాతరు చేసి A17, 18, 23, 25, 27, 28 , A37 నిందితులు కోర్టు హాజరు కాలేదు. దీంతో నిందితులు వేసిన ఆబ్సెంట్ పిటిషన్ ను నిరాకరిస్తూ వారిపై వారెంట్ జారీ చేసిన నాంపల్లి కోర్టు. వారిని అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టాలని పోలీసులను నాంపల్లి కోర్టు ఆదేశించింది.

# హైదరాబాద్ తరహా అభివృద్ధి

# రాష్ట్రమంతా జరగాలి

- మొదటి పేజి తరువాయి

ఒక్కచోటే పారిశ్రామిక అభివృద్ధి కేంద్రీకృతం కాకుండా.. తెలంగాణలోని అన్ని ప్రాంతాలు రాజధాని నగరం మాదిరిగా అభివృద్ధి చెందాలనే ఆకాంక్షను వ్యక్తపరిచారు.

**అర్బన్, సెమీ అర్బన్, రూరల్ క్లస్టర్లు..**

నూతన పారిశ్రామిక విధానంలో భాగంగా తెలంగాణను మూడు క్లస్టర్లుగా విభజించనున్నట్లు సీఎం తెలిపారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్) లోపల అర్బన్ క్లస్టర్, ఓఆర్ఆర్ నుంచి రీజనల్ రింగ్ రోడ్డు మధ్యలో సెమీ అర్బన్ క్లస్టర్, రీజనల్ రింగ్ రోడ్డుకు ఆవల ఉన్న ప్రాంతాన్ని రూరల్ క్లస్టర్‌గా గుర్తించి, పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. "ఫార్మాసిటీ విషయంలో ప్రభుత్వానికి స్పష్టమైన ఆలోచనలున్నాయి. ఫార్మాసిటీగా కాకుండా ఫార్మా విలేజీలను అభివృద్ధి చేస్తాం. ఓఆర్ఆర్‌పై 14 రేడియల్ రోడ్లున్నాయి. వీటికి 12 జాతీయ రహదారులతో కనెక్టివిటీ ఉంది. వీటికి అందుబాటులో ఉండేలా దాదాపు వెయ్యి నుంచి 3 వేల ఎకరాలకొకటి చొప్పున ఫార్మా విలేజ్‌లను అభివృద్ధి చేస్తాం. ప్రజల జీవనానికి ఇబ్బంది లేకుండా కాలుష్యం లేకుండా, పరిశ్రమలతో పాటు స్కూల్స్, ఆస్పత్రులు, అన్ని మౌలిక సదుపాయాలుండేలా వీటిని అభివృద్ధి చేసే ప్రణాళికలను మా ప్రభుత్వం రూపొందిస్తోంది. తెలంగాణలో ఐటీ, ఫార్మా, హెల్త్‌తో పాటు ఫుడ్ ప్రాసెసింగ్, స్పోర్ట్స్, ఆటోమొబైల్, ఆర్గానిక్ క్లస్టర్లుగా పరిశ్రమల ఏర్పాటు జరగాలి. రక్షణ రంగం, నావికా రంగానికి అవసరమైన పరికరాల తయారీ, ఉత్పత్తికి హైదరాబాద్‌లో అపారమైన అవకాశాలున్నాయి. పారిశ్రామికవేత్తలు వీటిపై దృష్టి కేంద్రీకరించాలి. సోలార్ ఎనర్జీ పరిశ్రమలకు తగిన ప్రోత్సాహకాలు అందిస్తాం" అని వివరించారు.

**24 గంటలు అందుబాటులో ఉంటా**

ఎన్నికలు–రాజకీయాలు.. అభివృద్ధి వేర్వేరని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. దార్శనికతతో పారదర్శకమైన అభివృద్ధే తమ లక్ష్యమని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరిశ్రమల వృద్ధికి సహకరించదన్న అపోహలు అవసరం లేదని, ఎవరికి వారుగా తమకున్న అభిప్రాయాలు ఇతరులపై రుద్దవద్దని హితవు పలికారు. రోజులో 24 గంటలూ తాను సచివాలయంలో లేదా క్యాంపు కార్యాలయంలో అందరికీ అందుబాటులో ఉంటానని, తనతో మాట్లాడి.. నిర్ణయాలు తీసుకోవాలని పారిశ్రామికవేత్తలను, పెట్టుబడిదారులను కోరారు. తమతో, ప్రభుత్వ ప్రతినిధులైన అధికారులతో మాట్లాడకుండానే తొందరపడి ఒక అభిప్రాయానికో, నిర్ణయానికో రావద్దని విజ్ఞప్తి చేశారు. యువతీ యువకుల్లో నైపుణ్యతను పెంపొందించేందుకు స్కిల్ యూనివర్సిటీలను నెలకొల్పుతామన్నారు.

**వెల్‌స్పన్ రూ.250 కోట్ల పెట్టుబడులు**

రాష్ట్రంలో మరిన్ని పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్‌స్పన్ గ్రూప్ ప్రకటించింది. ఆ కంపెనీ చైర్మన్ బీకే గోయెంకా నేతృత్వంలోని ప్రతినిధుల బృందం సీఎం రేవంత్‌తో భేటీ అయ్యారు. గోయెంకా మాట్లాడుతూ.. తమ కంపెనీ చందన్‌వ్యాలీ పారిశ్రామిక విభాగంలో ప్రారంభించిన ఐటీ సేవల్లో భవిష్యత్తులో రూ.250 కోట్ల పెట్టుబడులు పెడతామని చెప్పారు. ద్వితియశ్రేణి నగరాల్లో ఐటీని అభివృద్ధి చేసేందుకు.. వికారాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లోని యువతకు ఐటీ ఉద్యోగాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

# భారత అంతరిక్ష రంగంలో

# ఇది చారిత్రాత్మక ఘట్టం

భగభగలాడే అగ్నిగుండం లాంటి సూర్యుడ్ని పరిశోధించేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ఆదిత్య ఎల్–1 వ్యోమనౌకను పంపించడం తెలిసిందే. ఈ ప్రయోగంలో నేడు కీలక పరిణామం చోటుచేసుకుంది. చారిత్రాత్మక ఘట్టం అనదగ్గ రీతిలో ఆదిత్య ఎల్–1 భూమికి 15 లక్షల కిలోమీటర్ల దూరంలోని లగ్రాంజ్ పాయింట్–1 వద్ద ఉన్న సౌర కక్ష్యలోకి ప్రవేశించింది. ఈ లగ్రాంజ్ పాయింట్–1 నుంచి ఆదిత్య ఎల్–1 సూర్యుడి ఉపరితలం గురించి పరిశోధనలు చేపట్టనుంది. గతేడాది సెప్టెంబరు 2న శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి ఆదిత్య ఎల్–1 నింగికి ఎగిసింది. ఈ వ్యోమనౌకను పీఎస్ఎల్వీ సి–57 రాకెట్ రోదసిలోకి మోసుకెళ్లింది. ఇవాళ లగ్రాంజ్ పాయింట్–1 వద్ద కక్ష్యలోకి చేరేంతవరకు ఆదిత్య స్పేస్ క్రాఫ్ట్ 127 రోజులు ప్రయాణించింది. ఇస్రో వివిధ విన్యాసాలతో ఆదిత్య ఎల్–1ను లగ్రాంజ్ పాయింట్–1 దిశగా తీసుకెళ్లింది.

ఇందులోని హై ఎనర్జీ ఆర్బిటింగ్ ఎక్స్ రే స్పెక్ట్రోమీటర్ సూర్యుడిపై ప్రజ్వరిల్లే జ్వాలలను చిత్రీకరించింది. ఇక, సోలార్ విండ్ అయాన్ స్పెక్ట్రోమీటర్ సౌర గాలులను అధ్యయనం చేస్తుంది. ఆదిత్య ఎల్–1లోని సోలార్ అల్ట్రావయొలెట్ ఇమేజింగ్ టెలిస్కోప్ ఇప్పటికే సూర్యుడి చిత్రాలను అతి చేరువ నుంచి చిత్రీకరించింది.

# వచ్చేనెల నుంచి జనంలోకి కేసీఆర్

హైదరాబాద్, : కేసీఆర్ కోలుకుంటున్నారని, ఫిబ్రవరి నుంచి ఆయన సం పూర్ణ ఆరోగ్యంతో ప్రజల మధ్యకు వస్తారని, జిల్లాల్లో పర్యటిస్తారని, తెలంగాణ భవన్‌కొచ్చి కార్యకర్తలను కలుస్తారని బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. ఎన్నికల్లో ఓటమి స్పీడ్ బ్రేకర్‌లాంటిది మాత్రమేనని, అభివృద్ధి చేసినా దుష్ప్రచారం వల్లే ఓడిపోయామని చెప్పారు. భవిష్యత్తులో మళ్లీ మంచిరోజులొస్తాయని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. శనివారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన పెద్దపల్లి లోక్‌సభ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. కేసీఆర్ కిట్ మీద ఉన్న కేసీఆర్ గుర్తును చెరిపేస్తోందని, కిట్ మీద నుంచి తొలగించవచ్చేమోకానీ.. తెలంగాణ ప్రజల గుండెల నుంచి మాత్రం తొలగించలేరని అన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కాంగ్రెస్ సర్కారు రద్దు చేస్తోందని, రద్దులు, వాయిదాలు అన్నట్లుగా ప్రభుత్వం నడుస్తోందన్నారు. ఇప్పటికీ కొన్నిచోట్ల వడ్ల పైసలు పడలేదని, రైతుబంధు కూడా వేయలేదని రైతులు వ్యవసాయం ఎలా చేయాలని నిలదీశారు.

ప్రభుత్వ తీరు చూస్తుంటే ఏడాదిలోపే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదనిపిస్తోందని అన్నారు. తొలిసారి ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నామని తమ సత్తా ఏంటో చూపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ దగాకోరు పార్టీ అని బీఆర్ఎస్ నేత కడియం శ్రీహరి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో 420 హామీలు ఇచ్చిందని, వాటిని అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని.. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను నిలిపివేయడంతో పాటు రద్దు చేసే పరిస్థితులు కనబడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాగా రైతుబంధు నిధుల కోసం తమ ప్రభుత్వం సిద్ధం చేసిన నిధులు ఇంకా రైతుల ఖాతాల్లో జమకాలేదని, అవన్నీ ఏ కాంట్రాక్టర్ ఖాతాలోకి వెళ్లాయని మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఒక బడా కాంట్రాక్టర్ ఖాతాలోకి వెళ్లాయంటూ సోషల్‌మీడియాలో సెటైర్లు పేలుతున్నాయన్నారు.

# రేవంత్ దూకుడుతో వ్యూహం మార్చిన BRS..

# ఇక రంగంలోకి గులాబీ బాస్ ఎంట్రీ..!



తెలంగాణలో ప్రభుత్వ పగ్గాలు చేతులు మారి నెల రోజులు అవుతోంది. ఈ 30 రోజుల్లో ప్రభుత్వంలో కుదురుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ప్రయత్నించింది. అలాగే రాజకీయంగా బీఆర్ఎస్‌కు చెక్ పెట్టేందుకు అవసరమైన అన్ని రకాల వ్యూహాలకు అధికార పక్షం పదును పెట్టింది. గత ప్రభుత్వ వైఫల్యాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం లెక్కలతో సహా ప్రజల ముందు ఉంచుతూ గులాబీ నేతల తీరును ఎండగడుతూ వస్తోంది. ఇంతటితో ఆగకుండా త్వరలోనే మరిన్ని అంశాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకాన్ని బయటపెడతామని తెగేసి చెబుతోంది. దీంతో అధికార పక్షం స్పీడ్‌కు కేటీఆర్, హరీష్ రావు సహా బీఆర్ఎస్ నేతలు కౌంటర్ ఇవ్వడంలో పూర్తిగా విఫలం అవుతున్నారనే టాక్ బీఆర్ఎస్ శ్రేణుల్లో వినిపిస్తోంది. పార్లమెంట్ ఎన్నికలకు ముంగిట్లో కాంగ్రెస్ జోరు ఆపకుంటే మొదటికే మోసం తప్పదని గ్రహించిన బీఆర్ఎస్ అధినేత ఇక తానే రంగంలోకి దిగాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

**స్వయంగా రంగంలోకి కేసీఆర్:**

హిప్ రిప్లేస్మెంట్ ఆపరేషన్ తర్వాత కోలుకుంటున్న కేసీఆర్ త్వరలోనే ప్రజల ముందుకు వచ్చేందుకు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఓటమి తర్వాత కేసీఆర్ ఇప్పటి వరకు మీడియా ముందుకు రాలేదు. ప్రజా తీర్పుపై కొంత మంది ముఖ్య నేతలతో మినహా క్యాడర్‌కు ఎటువంటి సందేశం ఇవ్వలేదు. ఇంతలో అనూహ్యంగా ఆసుపత్రి పాలు కావడం ఆ తర్వాత విశ్రాంతితో ఆయనకు ప్రజలకు మధ్య గ్యాప్ పెరిగిపోయిందనే చర్చ జోరందుకుంది. ఓ వైపు పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్, బీజేపీలు కసరత్తు చేస్తుంటే మరోవైపు ఓటమి నుంచి గుణపాఠాలు నేర్చుకోవాల్సిన బీఆర్ఎస్‌లో మాత్రం నేతల మధ్య ఆధిపత్య పోరు బహిర్గంతం అవుతుంది.

ఇదే సమయంలో కేసీఆర్ పాలనపై రేవంత్ రెడ్డి రోజు రోజుకు డోస్ పెంచే నిర్ణయాలు తీసుకుంటున్నారు. గత ప్రభుత్వం గొప్పగా చెప్పుకున్న విద్యుత్, కాళేశ్వరం, ఆర్థిక ప్రగతి అంశాలలోని వైఫల్యాలపై ఫోకస్ పెట్టింది. పరిపాలనలో అనుభవం లేని రేవంత్ రెడ్డిని ఏకిపారేస్తారని భావించిన కేటీఆర్, హరీష్ రావులు అధికారపక్షం వ్యూహాలను పసిగట్టలేక రోజురోజుకు డిపెన్స్‌లో పడిపోతున్నారనే అభిప్రాయానికి కేసీఆర్ వచ్చినట్లు తెలుస్తోంది. దీంతో పరిస్థితి ఇలాగే కొనసాగితే పార్టీకి మరింత డ్యామేజ్ తప్పదని గ్రహించిన గులాబీ బాస్ ఇక స్వయంగా రంగంలోకి దిగాలని భావిస్తున్నట్లు సమాచారం. కేసీఆర్ వస్తేనే భరోసాగా ఉంటుందని పార్టీ నేతలు భావిస్తుండగా.. ఈ మేరకు త్వరలో కేసీఆర్ జిల్లా పర్యటనలు చేయబోతున్నట్లు హరీష్ రావు ప్రకటించారు. అయితే కేసీఆర్ నిర్ణయం వెనుక ఆసక్తికర చర్చ జరుగుతోంది. కొత్త ప్రభుత్వానికి ఆర్నెళ్లు టైమ్ ఇద్దామని గతంలో చెప్పిన కేసీఆర్ మౌనంగా ఉంటే పార్లమెంట్ ఎన్నికల్లో దెబ్బైపోతామని అందువల్లే నిత్యం ప్రభుత్వంపై విమర్శలు చేయాలని హరీష్ రావు, కేటీఆర్‌లకు ఆదేశించారని అయితే వారి విమర్శలు సెల్ఫ్ గోల్‌గా మారుతుండటంతో ఇక తానే రంగంలోకి దిగాలనే అభిప్రాయానికి వచ్చారనే టాక్ వినిపిస్తోంది.

**కేసీఆర్‌లో మార్పు!:**

తెలంగాణ భవన్‌లో శనివారం పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సన్నాహక సమూఖిపై హరీష్ రావు అప్ డేట్ ఇచ్చారు. త్వరలోనే ఆయన ప్రజల ముందుకు వస్తారని చెప్పారు. ఇకపై తెలంగాణ భవన్‌లో కేసీఆర్ ప్రతిరోజూ కార్యకర్తలను కలుస్తారని వెల్లడించారు. అన్ని సజావుగా జరిగితే జనవరి చివరి వారంలో లేదా ఫిబ్రవరి మొదటి వారంలో ఆయన ప్రజల వద్దకు రాబోతున్నట్లు తెలుస్తోంది. అయితే ఇకపై కేసీఆర్ ప్రతిరోజు కార్యకర్తలకు సమయం కేటాయించబోతున్నట్లు హరీష్ రావు తాజాగా చేసిన వ్యాఖ్యలను బట్టి చూస్తే అధికారం కోల్పోయాక కేసీఆర్‌లో మార్పు చూడబోతున్నామా అనే చర్చ పొలిటికల్ కారిడార్‌లో వినిపిస్తోంది. అధికారంలో ఉన్నప్పుడు పార్టీ నాయకులతో పాటు ఉద్యమకారులకు కనీసం అపాయింట్ మెంట్ ఇవ్వలేదనేదేది కేసీఆర్ పై ఉన్న ప్రధాన విమర్శ. అత్యంత సన్నిహితులనుకున్న వారిని సైతం కేసీఆర్ తన పదవీకాలంలో దూరం పెట్టి అహంకారంతో దొర మాదిరిగా కేసీఆర్ వ్యవహరించారనే టాక్ ఉంది. అంటువంటి కేసీఆర్ ఇకపై ప్రతిరోజు క్యాడర్ తో కలవాలని నిర్ణయించుకోవడం వెనుక అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు కేసీఆర్ లో మార్పు తీసుకురాబోతున్నదా అనే చర్చ మొదలవుతోంది.

## మున్సిపల్ కార్మికుల మెజారిటీ డిమాండ్లకు అంగీకరించాం

- మొదటి పేజి తరువాయి

ఎక్స్ గ్రేషియా అందిస్తామని చెప్పారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పట్ల తమ ప్రభుత్వం సానుకూలంగా ఉందని బొత్స స్పష్టం చేశారు. మున్సిపల్ కార్మికులు వెంటనే సమ్మె విరమించి విధుల్లో చేరాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ కార్మికులు ముఖ్యంగా సమాన పనికి సమాన వేతనం డిమాండ్ తో సమ్మె చేస్తున్నారు. ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ (గతంలో మున్సిపల్ శాఖ మంత్రి) ఇప్పటికే రెండు పర్యాయాలు మున్సిపల్ కార్మికులతో చర్చలు జరిపారు. అయితే ఆ చర్చలు సఫలం కాలేదు. ఈ నేపథ్యంలోనే, నేడు మరోసారి చర్చలు జరిపారు.

## అంగన్ వాడీల సమ్మెపై ఎస్మా

- మొదటి పేజి తరువాయి

పడుతున్న రూ. 10 వేల వేతనం స్థానంలో ప్రభుత్వం ఈ నెల రూ.8,050 మాత్రమే జమ చేసింది.

**ఎస్మా అంటే..**

ది ఎసెన్షియల్ సర్వీసెస్ మెయింటెనెన్స్ యాక్ట్ కు సంక్షిప్త రూపమే ఎస్మా.. ప్రజల సాధారణ జీవనం సాఫీగా సాగేందుకు తోడ్పడే సర్వీసులకు భంగం కలగకుండా ఈ చట్టం ఉపయోగపడుతుంది. వైద్యం, ప్రజా రవాణా వంటి అత్యవసర సేవలు అందించే రంగాలలోని సిబ్బంది సమ్మెల పేరుతో విధులకు గైర్హాజరు కాకుండా ప్రభుత్వం ఈ చట్టం ప్రయోగించవచ్చు.

## ఇందిరమ్మ రాజ్యం తీసుకువస్తామని హామీ ఇచ్చాం

తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తీసుకువస్తామని హామీ ఇచ్చామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లాలోని ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడులో ప్రజాపాలన – అభయహస్తం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను ఆయన పరిశీలిం చారు. ఈ సందర్భంగా మల్లు భట్టి మాట్లాడుతూ... ఇందిర`మ్మ రాజ్యాన్ని తీసుకువస్తామని హామీ ఇచ్చామని... ఆ దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. సంపదను సృష్టించి దానిని పేదలకు పంచుతామని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే 'మహాలక్ష్మి'ని అమలు చేశామని వెల్లడించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు గుర్తు చేశారు. ఆరు గ్యారెంటీల అమలుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. విభజన తర్వాత సర్ ప్లస్‌గా ఉన్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్ తన పదేళ్ల కాలంలో అప్పుల రాష్ట్రంగా మార్చిందని ఆరోపించారు.

## 'ప్రజాపాలన'కు 1.25 కోట్ల దరఖాస్తులు!

- మొదటి పేజి తరువాయి

దరఖాస్తులు అధికారులకు అందాయి. చివరిరోజు 603 గ్రామ పంచాయతీలు, 107 మునిసిపాలిటీ, కార్పొరేషన్ల వార్డుల్లో దరఖాస్తులు స్వీకరించగా.. మొత్తం 12,769 గ్రామ పంచాయతీలు, 3,623 వార్డుల్లో ప్రజాపాలన కార్యక్రమం ముగిసింది. ఇక సోమవారం నుంచి దరఖాస్తుల డేటా ఎంట్రీ ప్రక్రియ మొదలుకానుంది. ఇప్పటికే సంబంధిత సిబ్బంది శిక్షణ కూడా పూర్తయింది. ఈనెల 17 వరకు డేటా ఎంట్రీ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను సీఎస్ ఇప్పటికే ఆదేశించారు. డేటా ఎంట్రీ పూర్తయిన తర్వాత లబ్ధిదారుల ఎంపిక జరగనుంది.

## సూర్యాపేట జిల్లాలో పల్టీలు కొట్టిన రాజధాని ఏసీ బస్సు

**మోతె మండలం మామిళ్లగూడెం వద్ద బస్సు బోల్తా**

**హైదరాబాద్ నుంచి ఖమ్మం వస్తున్న బస్సు**

**అతివేగమే ప్రమాదానికి కారణమని గుర్తింపు**

సూర్యాపేట జిల్లా మోతె మండలంలో రోడ్డు ప్రమాదం జరిగింది. అయితే, పెను ప్రమాదం తప్పింది. టీఎస్ఆర్టీసీకి చెందిన రాజధాని ఏసీ బస్సు పల్టీలు కొడుతూ రోడ్డు కిందకు పడిపోయింది. ఈ ఘటనలో ఆరుగురికి స్వల్ప గాయాలు మినహా... ఎవరికీ ఏమీ కాలేదు. ఖమ్మం డిపోకు చెందిన బస్సు హైదరాబాద్ నుంచి ఖమ్మం వైపు వస్తుండగా ఈ ఘటన జరిగింది. మోతె మండలం మామిళ్లగూడెం వద్ద జాతీయ రహదారిపై ఈ బస్సు బోల్తా పడింది. అతివేగమే ప్రమాదానికి కారణమని తెలుస్తోంది.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్

**సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ గవర్నర్**

**ఉమ్మడి ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు గవర్నర్‌గా వ్యవహరించిన నరసింహన్**

**2009 నుంచి 2019 వరకు గవర్నర్‌గా ఉన్న నరసింహన్**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మాజీ గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ కలిశారు. శనివారం నాడు తెలంగాణ సచివాలయంలో మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రిని కలిశారు. నరసింహన్ మొదట ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ఆ తర్వాత తెలంగాణ రాష్ట్రానికి గవర్నర్‌గా పనిచేశారు. తెలంగాణ ఉద్యమం కీలక దశలో ఉన్న సమయంలో ఆయన ఉమ్మడి ఏపీకి గవర్నర్‌గా వచ్చారు. 2009 నుంచి రాష్ట్రం విడిపోయే వరకు గవర్నర్‌గా వ్యవహరించారు. ఆ తర్వాత 2014 నుంచి 2019 వరకు తెలంగాణకు గవర్నర్‌గా పని చేశారు. నరసింహన్ తర్వాత తమిళిసై సౌందరరాజన్ తెలంగాణ గవర్నర్‌గా వచ్చారు.

# అట్టడుగు వర్గాల వారికి కూడా సంక్షేమ ఫలాలు అందాలనేది ప్రభుత్వ ధ్యేయం...





- ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య

**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 06 :** అట్టడుగు వర్గాల వారికి కూడా సంక్షేమ ఫలాలు అందాలనేది ప్రభుత్వ ధ్యేయమని, ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య తెలిపారు. శనివారం నాడు నాడు రాజపేట మండలం పుట్టగూడెంతండా, కొండ్రెడ్డి తండా గ్రామాలలో నిర్వహించబడిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాలలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం ఐదు గ్యారెంటీల దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించేందుకు జిల్లా,మండల యంత్రాంగం మొత్తం ప్రజల మధ్యకే వచ్చిందని,అట్టడుగు వర్గాల వారికి కూడా ప్రభుత్వ ఫలాలు అందాలనేది ప్రభుత్వ ధ్యేయమని,ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులకే అందించిందని,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని,అలాగే పేదవానికి కూడా కార్పొరేట్ స్థాయి వైద్య సహాయం అందాలనే ప్రభుత్వ ఆసుపత్రులలో, గుర్తించబడిన కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్య చికిత్స కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద ఉన్న 5 లక్షలను పది లక్షలకు పెంచడం జరిగిందని తెలిపారు. మిగతా పథకాలు మీకు అందడానికి ఎక్కడకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే మీరు చెప్పిన విధంగా ఇంటింటికి వస్తాయని, ప్రతి కుటుంబానికి లబ్ది చేకూరుతుందని,అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందని,జిల్లా మంత్రి కూడా అయిన రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి సహకారంతో గ్రామాలలో రోడ్లను అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సి. హెచ్. కృష్ణారెడ్డి అభయహస్తం క్రింద ఐదు గ్యారెంటీ పథకాలను,దరఖాస్తు చేసుకునే విధానాన్ని వివరించారు. స్వీకరించిన దరఖాస్తులను క్రోడీకరించి కంప్యూటరీకరణ చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమాలలో తొలుత తహశీలుదారు దామోదర్ ప్రజాపాలన ముఖ్య ఉద్దేశ్యం, ఆరు గ్యారెంటీలపై ముఖ్యమంత్రి సందేశం చదివి వినిపించారు. ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాలలో సంబంధిత గ్రామాల సర్పంచులు మాలోతు దేవి రాములు, చెరుకు కనకయ్య, వార్డు మెంబర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు..

## అయోధ్య నుండి వచ్చిన అక్షంతలను గడపగడపకు పంపిణీ.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 6.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో శ్రీరామ జన్మభూమి అయోధ్య రాములవారి పాదాల చెంత నుండి వచ్చిన అక్షింతలను గ్రామ పెద్దలు యువకులు జైశ్రీరామ్ అభిమానులు భక్తులు పాల్గొని మొదటి రోజు మన లింగరాజు పల్లి గ్రామంలో వితరణ (గడప గడపకు పంచడం) చేయడం జరిగింది. జయ్ శ్రీరామ. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లింగరాజు పల్లి గ్రామంలో వికసిథ్.భారత్ సంకల్పయాత్ర.



**సికె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 6.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో ఈరోజు భారత ప్రభుత్వంచే నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిధి గా హాజరైన భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ . ఈ కార్యక్రమంలో సర్పంచి బొడ్డుపల్లి ఉమా కృష్ణ.

జిల్లా నాయకులు బందారపు లింగస్వామి దంతూరి సత్తయ్య గౌడ్ మండల నాయకులు బొడిగె ఆనంద్. బుంగపట్ల బుచ్చయ్య. ప్రభాకర్. గ్రామ పెద్దలు గంధమల్ల బాలయ్య మల్లమ్మ. గంధ మల్ల గోపాలు కుటుంబ సభ్యులు. హెల్త్ డిపార్ట్మెంటు సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు యువకులుగ్రామ సెక్రెటరీ. పాల్గొన్నారు.

## ప్రజల ఇబ్బందులు తొలగించడమే ప్రభుత్వ లక్ష్యం..

- దోపిడి పాలన పోయి ప్రజాపాలన కొనసాగుతుంది..
- అర్హులైన ప్రతి ఒక్కరికి 6 గ్యారంటీ పథకాలు అమలు..
- ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 06,**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం, కరకగూడెం గ్రామపంచాయతీలో ఎంపిడిఓ బి .శంకర్ ఆధ్వర్యంలో సర్పంచ్ ఊకే రామనాథం అధ్యక్షతన తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ఐదు గ్యారంటీల దరఖాస్తు స్వీకరణ గ్రామ సభను ప్రారంభించిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.. ఈ సందర్భంగా కరకగూడెం మండల పరిధిలోని నిరుపేద కుటుంబాలకు చెందిన ఆడపడుచులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ 22 చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.. అనంతరం వారు మాట్లాడుతూ,తెలంగాణ ప్రజల ప్రతి ఒక్క సమస్య తీర్చడమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. గత 10 సంవత్సరాల పాలకుల నిర్లక్ష్యాన్ని గురించి మార్పు కోరుకున్న తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని, దోపిడి పాలన పోయి ప్రజాపాలన కొనసాగుతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం నడుస్తుందని స్పష్టం చేశారు.. ప్రజల మనోభావాలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేయాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి గ్రామాల వారిగా అధికారులతో ప్రజలను మమేకం చేస్తున్నారు అని తెలిపారు.. అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని,6 గ్యారంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తు తో పాటు ప్రజలు తమకున్న ఇతర సమస్యలపై దరఖాస్తులు సమర్పిస్తే వాటిని అధికారులు ప్రత్యేక కౌంటర్ల ద్వారా స్వీకరిస్తారని అన్నారు..

ఈ ప్రజా పాలన గ్రామసభ లో,

- మహాలక్ష్మి
- రైతు భరోసా
- ఇందిరమ్మ ఇండ్లు
- గృహజ్యోతి
- చేయూత

పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చని, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అమలు అవుతాయని అన్నారు..అలాగే మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం,ఆరోగ్యశ్రీ పరిధి 10 లక్షలకు పెంపు వంటి హామీలను అమలు చేసిందన్నారు.. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, ఇచ్చిన ప్రతి ఒక్క హామీ నెరవేరుస్తామని పేర్కొన్నారు..

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ ప్రజల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం



- ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తాం
- ప్రజల వద్దకే రానున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- గత ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి
- గత ప్రభుత్వంలో దళితులకు ఇవ్వని మూడెకరాల భూమి
- ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం
- రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక ,సాంస్కృతిక ,పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**సీ కే న్యూస్ ప్రతినిధి,కొల్లాపూర్:** జుక్కల్ నియోజకవర్గం కుర్తి గ్రామంలో శనివారం ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు కాకముందే బీఆర్ఎస్ నాయకులు మా ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు అంటూ బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉండి కూడా దళితులకు మూడు ఎకరాల భూమి, నిరుద్యోగ భృతి, ఉద్యోగా నియామకాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం ఇలా ఎన్నో హామీలను బుట్ట దాఖలు చేశారనీ ఆయన అన్నారు ప్రజలనే కాదు చివరకు మంత్రులను కూడా ప్రగతి భవన్ లోకి అనుమతివ్వలేదు అంటూ గత ప్రభుత్వాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు అంతే కాకుండా ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్పగా మార్చారనీ బీఆర్ఎస్ ప్రభుత్వం పై ఆయన మండిపడ్డారు గ్రామాలు, తండాలు మౌలిక వసతుల్లో, అభివృద్ధిలో గతంలో ఎట్లా ఉండేనో ఇప్పుడు కూడా అట్లానే ఉన్నాయి ఇవన్నీ గ్రహించిన ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మా ఆకాంక్షలు నెరవేరుతాయని భావించిన ప్రజలు గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారనీ ఆయన ఈ సందర్భంగా తెలిపారు తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి తీరుతాం అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి రెండు హామీలను నెరవేర్చారు. ఆరు గ్యారంటీల అమలు భాగంగా ప్రజా పాలన కార్యక్రమం చేపట్టాం అంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రజల వద్దకే వచ్చి దరఖాస్తులు తీసుకుంటున్నాం. హామీలను దశల వారీగా అమలు చేస్తాం అనీ ఆయన ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడడం జరిగింది రానున్న రోజుల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకుని గత ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి తో పాటు రాష్ట్ర నాయకులు ప్రజా ప్రతినిధులు ప్రజలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు



## పిల్లలకు చదువు నేర్పించండి పనులు కాదు




- బడి ఈడు పిల్లలను బడిలోనే ఉంచండి.
- ప్రధానోపాధ్యాయులు చిత్తలూరి ప్రసాద్.

**సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** పిల్లలకు చదువు నేర్పించండి పనులు కాదు అని బడి ఈడు పిల్లలను పాఠశాలలోనే ఉంచాలని, బడి బయట పనులు చేయించకూడదని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిత్తలూరి ప్రసాద్ విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. శనివారం దీర్ఘకాలికంగా పాఠశాలకు రాని రాజీవ్ నగర్ కు చెందిన కొందరు విద్యార్థుల తల్లిదండ్రులను, వారి పిల్లలను పాఠశాలకు పిలిపించి విద్యార్థుల హాజరు ప్రాముఖ్యతను వివరించారు. క్రమం తప్పకుండా బడికి పంపాలని కోరారు .అదే విధంగా అధికారులు బడి బయట ఉన్న పిల్లలను వివిధ తనిఖీలు, ప్రత్యేక డ్రైవులు ద్వారా గుర్తించి బడి ఈడు పిల్లలను పాఠశాలకు పంపడం జరుగుతుందని, బడి ఈడు పిల్లలను తల్లిదండ్రులు చేసే వృత్తి పనులలో గాని, వేరే వారి దగ్గర గాని పనులు చేయించకూడదని అలా చేసినట్లయితే చట్టపరమైన చర్యలు ఉంటాయని పలు సిక్కు కుటుంబాలకు చెందిన తల్లిదండ్రులకు, వారి పెద్దలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యువత ఉపాధికి సహకారం. (MSMEPCI) తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ పెద్దింటి సూర్యనారాయణ మూర్తి...

**సి కే న్యూస్ :** ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో(MSMEPCI )రాష్ట్ర వైస్ చైర్మన్ పెద్దింటి సూర్యనారాయణమూర్తిఆధ్వర్యంలోవిలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దింటి సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ యువత, మహిళ సారథ్యం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన మేక్ ఇన్ ఇండియా, మేడిన్ ఇండియా నినాదంతో దేశవ్యాప్తంగా ఉన్నటువంటి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం పరిశ్రమల ద్వారా వారిలోని నైపుణ్యతను వెలికి తీసి వాళ్ల డెవలప్మెంట్ కు MSME PCI నడుం బిగించిందని, యువతకు పూర్తి సహకారం అందిస్తుందని, దీని ద్వారా వారి ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని MSME PCI రాష్ట్ర వైస్ చైర్మన్ పెద్దింటి సూర్యనారాయణ మూర్తి పిలుపునిచ్చారు. అనంతరం MSME PCI క్యాలెండర్లను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సతీమణి మల్లు నందిని చేతుల మీదుగా విలేకరుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర MSME PCI డిప్యూటీ వైస్ చైర్మన్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కోసం గత 18 సంవత్సరాలుగా కష్టపడ్తున్న జడ్పీటీసీ శ్రీ నరేందర్ గుప్త గారికి నామినేటెడ్ పదవి ఇవ్వాలి



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** గోపినాధ్ గౌడ్ ఆత్మకూరు జడ్పీటీసీ సభ్యులు శ్రీ కోడిత్యాల నరేందర్ గుప్త గారికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేసిన కష్టాన్ని నిబద్ధత ను గుర్తించి నామినేటెడ్ పదవి ఇవ్వాలి అని యూత్ కాంగ్రెస్ మండల నాయకులు శ్రీ తండ గోపినాధ్ గౌడ్ గారు పార్టీ నాయకత్వాన్ని కోరుతున్నారు, నరేందర్ గుప్త గారు గత 18 సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తూ గతంలో ఆర్థికంగా నష్టపోయిన మండల పార్టీ అధ్యక్షులు గా ఉండి రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ పార్టీ ఎంపిపి,జడ్పీటీసీ,సింగిల్ విండో చెర్మెన్ లాంటివి గెలిపించి సత్తా చాటారు, ప్రస్తుతం ఆలేరు ఎమ్మెల్యే గా గౌ' శ్రీ బీర్ల అయిలయ్య గారిని నియోజకవర్గం లో అత్యధిక మెజారిటీ తో గెలిపించుకున్నారు, సొంత గ్రామంలో రెండు పర్యాయాలు సర్పంచ్ గా గెలిచి కోట్ల రూపాయలు నిధులు తెచ్చి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలిపారు తన అనుచరులను ఎంపీటీసీ,సింగిల్ విండో డైరెక్టర్లుగా,వార్డు మెంబర్లుగా గేలిపించుకున్న నరేందర్ గుప్త గారు పేద ప్రజలకు ఎన్నో సేవలు చేసారు అలాంటి నేతకి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గుర్తించి నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని అని కోరుతున్నారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు లోడి రాజశేఖర్ ,లోడి నరేష్ ,పోనగని శేఖర్, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు

CK NEWS చంద్రకాంత్
తెలుగు దినపత్రిక
ఆదివారం | తెలంగాణ
7 జనవరి 2024
cknews7484@gmail.com

Follow:
@cknews

# చేగుంట .ప్రజాపాలన కార్యక్రమంలో ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు. డాక్టర్ దామోదర్ రాజనర్సింహ

**సి కె న్యూస్ చేగుంట రిపోర్టర్ కొండి.శ్రీనివాస్ జనవరి 06 :**చేగుంట లో ప్రజా పాలన కార్యక్రమంలో దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలనా కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఆరోగ్య శాఖ మంత్రివర్యులు డాక్టర్ దామోదర్ రాజనర్సింహ, వారు మాట్లాడుతూ తాను కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న అభయ అస్తం గ్యారెంటీలను అర్హులైన ప్రజలందరూ దర్కాస్తు లను స్వీకరించాలని.మంత్రి కోరారు కాంగ్రెస్ పార్టీ చెప్పినమాట చెప్పినట్టుగా 6 గ్యారెంటి లను అమలు చేసి తీరుతుందని అలానే ఇప్పటికే పది లక్షల ఆరోగ్య భీమా మరియు ఉచిత ప్రయాణం నిర్వహించాము ప్రమాణస్వీకారం రోజు సీఎం సంతకాలు చేయడం జరిగింది. పోరటల తెలంగాణలో ప్రజల వద్దనే పాలన అందించాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధికారులు తాసిల్దర్ %ఎజూ౯శీ% గ్రామ సర్పంచ్ ఎంపీటీసీలు వివిధ గ్రామ సర్పంచ్లు చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్ జనరల్ సెక్రెటరీ మొజమిల్, ,రాంపూర్ సర్పంచ్ భాస్కర్, దుబ్బాక నియోజవర్గ యువజన నాయకుడు సాయి కుమార్ గౌడ్, మండల %వాదీజ% సెల్ అధ్యక్షుడు అన్నం ఆంజనేయులు, %వాజ% సెల్ అధ్యక్షుడు స్టాలిన్ నర్సింహులు, %వాు% సెల్ అధ్యక్షుడు ఫకీర్ నాయక్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మోహన్ నాయక్ .మహేష్ యువజన నాయకులు మద్దూరి రాజు సేవాదళ్ నాయకుడు పుర్ర ఆగం సీనియర్ నాయకులు బల్ రెడ్డి కన్యరం సతీశ్ సంద్రు శ్రీకాంత్, కొండల్ రెడ్డి,శేఖర్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు





# యువత కు ఉపాధికి సహకారం-(MSMEPCI)

- యువత తప్పక సద్వినియోగం చేసుకోండి.
- తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ పెద్దింటి సూర్యనారాయణ మూర్తి.



**సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** స్థానిక చెర్రీస్ లో శనివారం ఏమ్ ఏస్ ఈ పి సి ఐ (%మీా వీజూ౯జ×% )రాష్ట్ర వైస్ చైర్మన్ పెద్దింటి సూర్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా పెద్దింటి సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ యువత, మహిళ సారథ్యం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన మేక్ ఇన్ ఇండియా, మేడిన్ ఇండియా నినాదంతో దేశవ్యాప్తంగా ఉన్నటువంటి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం పరిశ్రమల ద్వారా వారిలోని నైపుణ్యతను వెలికి తీసి వాళ్ల డెవలప్మెంట్ కు ఏమ్ ఏస్ ఈ పి సి ఐ నడుం బిగించిందని, యువతకు పూర్తి సహకారం అందిస్తుందని, దీని ద్వారా వారి ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని ఏమ్ ఏస్ ఈ పి సి ఐ రాష్ట్ర వైస్ చైర్మన్ పెద్దింటి సూర్యనారాయణ మూర్తి పిలుపునిచ్చారు. అనంతరం ఏమ్ ఏస్ ఈ పి సి ఐ క్యాలెండర్లను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సతీమణి మల్లు నందిని చేతుల మీదుగా విలేకరుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏమ్ ఏస్ ఈ పి సి ఐ డిప్యూటీ వైస్ చైర్మన్ పాల్గొన్నారు.

ఏమ్ ఏస్ ఈ పి సి ఐ ప్రమోషన్ కౌన్సిల్ ఇండియా భారతదేశంలో సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు ఏమ్ ఏస్ ఈ పి సి ఐ అభివృద్ధి మరియు వృద్ధిని ప్రోత్సహించడానికి స్థాపించబడింది. ఏమ్ ఏస్ ఏమ్ ఈ లు తమ ఉత్పత్తులను మరియు సేవలను అందించడానికి, ఫైన్సు యాక్సెస్ చేయడానికి మరియు సంభావ్య కస్టమర్లు మరియు భాగస్వాములతో కనెక్ట్ అన్నారు.

మొత్తంమీద, ఏమ్ ఏస్ ఈ పి సి ఐ ప్రమోషన్ సహకారం విజయవంతం కావడానికి అవసరమైన మద్దతు మరియు అందించడం ద్వారా భారతదేశంలో ఏమ్ ఏస్ ఈ పి సి ఐ ల పెరుగుదల మరియు అభివృద్ధిని ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తుంది అని అన్నారు.

# వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవంలో పాల్గొన డాక్టర్ మట్టా.



**సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**వేంసూరు మండలం రాయుడుపాలెం గ్రామంలో ఈ వారం శ్రీ శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ తేదీని జనవరి 10 వరకు పొడిగించాలి.

**సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి విజ్ఞప్తి...**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 06,**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా పాలన గ్రామసభల దరఖాస్తుల స్వీకరణ చివరి తేదీని జనవరి 10 వరకు పొడిగించాలని సిపిఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి విజ్ఞప్తి చేశారు.

డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించిందని మధ్యలో సెలవులు రావడం వల్ల అనేకమంది ప్రజలు దరఖాస్తులు పెట్టుకోవడంలో ఇంకా వెనకబడి ఉన్నారని, అందుకోసం ఆరు గ్యారెంటీ ల కొరకు దరఖాస్తుల స్వీకరణను ఈ నెల 10 వరకు పొడిగించాలని, అన్ని మండల ఆఫీసులు గ్రామ పంచాయతీలు వద్ద కౌంటర్లు ఏర్పాటు చేసి జనవరి 10 వరకు దరఖాస్తులు తీసుకోవాలని ఆయన కోరారు. మరో నాలుగు రోజులు సమయం పొడిగించడం వల్ల ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందడాని కి అవకాశం ఏర్పడుతుందని ఆయన విజ్ఞప్తి చేశారు.

# గూడాలలో గుడుంబా బీభత్సం

- "20 రూపాయల కోసం ఏమైనా అమ్మేస్తాం. చోరీ బాబుల తీరు"
- "నీళ్లు పట్టే బిందైనా..! నీళ్లు వచ్చే మోటరేనా..! మత్తు ఇచ్చేది ఏదైనా మాకు ఒక్కటే"
- "ములుగు జిల్లాలో చోట చోరీల చేతివాటం"
- "సంబంధిత శాఖ గురించి కొత్తగా చెప్పాల్సింది ఏమీ లేదు.? అంత జగమెరిగిన సత్యమే.!"



**"ములుగు జిల్లా సీకే న్యూస్ ప్రతినిధి భార్గవ్"**ములుగు జిల్లాలోని పలు ప్రాంతాలలో గుడుంబా బీభత్సం, ధర తక్కువలో ఎక్కువ మత్తు ఇచ్చే గుడుంబాకి మద్యం ప్రియులు బాగా మొగ్గు చూపుతున్నారు. ఈ నేపథ్యంలో వాడవాడకు గ్రామ వీధుల్లో గుడుంబా విక్రయ దుకాణాలు పెరిగిపోయాయి. గుడుంబా సరఫరా అధికమవుతున్నందున అందించలేని గుడుంబా తయారీ స్థావరా సభ్యులు. మద్యానికి అమాయక ప్రజలు మొగ్గు చూపే విధంగా, అక్రమ సంపాదనకు అడ్డంగా అలవాటు పడ్డ సారా తయారీ గాళ్లు, సారా లో మత్తును పెంచేందుకు ప్రభుత్వ దవఖానాలో ఎక్స్పైర్ అయిపోయిన ట్యాబ్లెట్లను సేకరించి. హీటర్ సహాయంతో తక్కువ సమయంలో కిక్ తో సారాను తయారు చేస్తున్నారు. ఈ క్రమంలో వృద్ధులు, యువత ఆ మద్యాన్ని తాగి అనేక అంతుచిక్కని ఆకస్మిక వ్యాధులకు గురవుతున్నారు. మత్తులో కుటుంబ బాధ్యతలు కూడా గుర్తు లేకుండా మందుబాబులు ఇంట్లో ప్రవర్తించే తీరుపై, ఎన్నో కుటుంబ కలహాలకు దారితీస్తున్నాయి. అంతేకాకుండా ధర తక్కువ అవడంతో సారా తాగి మత్తులో "కూలి పని" మానేసి సారా పైసలు కోసం పలు రకాల చోరీ కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. ఇదే విషయమై ఇటీవల వెంకటాపురం మండల కేంద్రంలోని రక్షకబట నిలయంలో నిత్యవసర వాడుక వస్తువులు గూర్చి అనగా..! ఇంటిముందు ఆరు బయట ఉంటున్నటువంటి. బిందెలు, బకెట్లు, వాడుకలో లేని ఇనుప సామాన్లు, ఫోర్ వీలర్ అత్యవసర అధిక టైర్లులతోపటు కంచాలు, మంచాలు, కూడా వదిలి పెట్టట్లేదు. మండలంలో ఇలా అనేక రకాల ఎన్నో కేసులు నమోదవుతున్నాయి. ఇదే విషయమై సంబంధిత శాఖ పట్టించుకోకపోయినా. మండల అధికారులైన పోలీసులు కొంచెం చొరవ తీసుకొని. గుడుంబా పావురాలపై పలుమార్లు దాడికి దిగిన, గుడుంబా ఆగడాలు మాత్రం ఆగడం లేదు" సంబంధిత శాఖ ఇకనైనా వారి బాధ్యతలను సక్రమంగా నెరవేర్చాలంటూ మహిళా సంఘాలు, మహిళలు వాపోయారు.

# పేదల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకే ప్రజాపాలన గ్రామసభలు.

- పారదర్శకంగా గ్యారెంటీ పథకాలు అందిస్తాం.
- పెనగడప ప్రజాపాలన గ్రామసభలో ఎమ్మెల్యే కూనంనేని.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), జనవరి 06,** కొత్త ప్రభుత్వం సరికొత్తగా ప్రవేశపెట్టన గ్యారంటీ పథకాలు పేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతాయని, వారి స్థితిగతులు మారేందుకు దోహదపడతాయని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండల పరిధిలోని పెనగడప గ్రామ పంచాయతి ప్రజలకోసం ఏర్పాటు చేసిన గ్రామసభ, ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. ప్రజలనుంచి దరఖాస్తులు స్వీకరించి అధికారులకు అందజేశారు. ఈ సందర్బంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడారు. ప్రతి దరఖాస్తు విలువైదని, ఎంతో ఆశతో ప్రజలు చేసిన ధరఖాస్తులని నిర్లక్ష్యం చేయకుండా డేటాబేసులో నమోదు చేయాలనీ సూచించారు. లబ్ధిదారుల ఎంపిక విషయంలో ఎలాంటి వివక్షత ఉండబోదని, పథకాల పంపిణి పారదర్శకంగా ఉంటుందని స్పష్టం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామసభలు ఉత్సహపూరిత వాతావరణంలో జరుగుతున్నాయని, స్వీకరణ కార్యక్రమం తుదిదశకు చేరుకుందని అన్నారు. సభలను విజయవంతంగా నిర్వహించిన అధికార యంత్రంగానికి, సహకరించిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. అనివార్య పరిస్థితిలో దరఖాస్తు చేసుకేలేని పేదలకు తొలివిడత లో అవకాశం ఇచ్చేవిధంగా ప్రభుత్వాన్ని కోరనున్నట్లు తెలిపారు. సభలో అగ్రికల్చరల్ ఏవో రాజేశ్వరి, గ్రామ కార్యదర్శి హనుమంతు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, ఎంపీటీసీ అచ్చ నాగమణి, ఉప సర్పంచ్ కట్ట సంతోష్, స్థానికులు నీడల సుధాకర్, మన్నే వీరభద్రరావు, కట్ట ఉదయ్, ఏ వెంకన్న, రాము, శ్రీకాంత్, దాసరి సన్నీ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ అన్ని హామీలు నెరవేర్చితిరుతుంది

- ప్రజా పాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్.



**సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**స్థానిక మున్సిపల్ 22 వ వార్డ్ నేతాజీ రోడ్ లో ప్రజా పాలనా అభయ హస్తం గ్యారంటీ పథకాల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం లో శనివారం సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మరల తిరిగి 4 నెలలు తరువాత ప్రజా పాలనా కార్యక్రమం మొదలు అవుతుంది అని అర్హులు గల ప్రజలందరికి కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు అందుతాయి అని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చి తీరుతుంది అని నిత్యం ప్రజలకు అందుబాటులోనే ఉంటాము,ఏ సమస్య వున్నా తెలియజేయండి అని ప్రజలతో అన్నారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్ సుజాత , సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కుసంపూడి మహేష్ , గ్రంధాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వర రావు , మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి , సొసైటీ డైరెక్టర్ గాదె చెన్నారావు, కౌన్సిలర్స్ దూదిపాల రాంబాబు, నాగుల్ మీరా, సత్తుపల్లి మండలం, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్న విప్ బీర్ల ఐలయ్య....



**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 06:**యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామరం మండలంలోని మైలారం గ్రామంలో,నాయకుని తండా,యవపూర్ తాండలో జరిగిన ప్రజాపాలన గ్రామ సభలో ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజాపాలన గ్రామ సభలో అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తులను సేకరించారు.ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు సేకరించారో అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి,సర్పంచ్ వడ్ల కొండ అరుణ ఆనంద్,కళ్యాణి, ఎంపీటీసీ బులి,జడ్పి సీఈఓ కృష్ణ రెడ్డి, ప్రత్యేక అధికారి జ్యోతి కుమార్,ఎంపీడీఓ సరిత,తహశీల్దార్ శ్రీనివాస్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి 2024 క్యాలెండర్ ఆవిష్కరించిన పీకే ఓసి ప్రాజెక్ట్ అధికారి తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 06,**సింగరేణి 2024 క్యాలెండర్ ను శనివారం పీకే ఓసి 2లో పీకే ఓసి ప్రాజెక్ట్ అధికారి తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ ఆవిష్కరించడంతో పాటు సీనియర్ షావెల్ ఆపరేటర్ ఆకారపు సమీంద్రా చారికి క్యాలెండర్ ను అందజేయడం తో పాటు ఇతర ఉద్యోగులకు కూడా పంపిణీ జేశారు ఈ సందర్భంగా ఆయన కార్మికుల ఉద్దేశించి మాట్లాడారు పీకే ఓసి 2కి సంస్థ నిర్దేశించిన ఓపి వెలికితీత లో కొంత వెనుక బాటులో ఉన్నామని కార్మికులు అధికారులు సూపర్వైజర్లు సమిష్టి కృషితో సమన్వయంతో పనిచేసే ఈ సంవత్సరం మార్చి 31వ తేదీ నాటికి నిర్దేశిత ఓ బి లక్ష్యాలను కూడా సాధించాలని ఆ దిశగా రక్షణ పాటిస్తూ మట్టి వెలికి తీయాలని ఆయన కార్మికులను కోరారు, ఈ కార్యక్రమంలో పీకే ఓసి ప్రాజెక్టు మేనేజర్ దండమూడి రాంబాబు, ఓసి-2 మేనేజర్ కే సురేష్ , రక్షణాధికారి ఎం లింగబాబు, సీనియర్ పిఓ ఎండి మదార్ సాహెబ్, అధికారులు జి శంకర్, భూక్య భా%శీ%గ్య, కృష్ణమూర్తి, భూక్య రాందాస్, సుధాకర్ బాబు, గుర్తింపు సంఘ నాయకులు మేకల ఈశ్వర్, బంగారు రవి, జానకి ప్రసాద్, ప్రాతినిధ్య సంఘం నాయకులు పెద నాగయ్య,ఎం శ్రీనివాస్, ఎస్ కుమారస్వామి, ఈ యాకయ్య సూపర్వైజర్లు కోలా వెంకటేశ్వర్లు, దౌలత్అలీ పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలన-సామాజిక బాధ్యత.

● జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 06,**
ప్రజలకు పని కల్పన, పోషకాహార భద్రత, అందరికీ ఉచిత విద్య అమలు ద్వారా మాత్రమే సమాజం ఆరోగ్యంగ పేదరికానికి దూరంగ జీవించ గలుగుతారాని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి అన్నారు. శనివారం అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజ్, పాల్వంచలో జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి ముఖ్య అతిథిగ పాల్గొని ప్రసంగించారు. పేద పిల్లలకు ఉచిత విద్యను అందించడంతో భవిష్యత్తులో వారికి ఆర్థిక ఆధాయం పెరగడం, పేదరికం, నిరుద్యోగం ను తగ్గించవచ్చని తెలిపారు. ఆర్థిక అసమానత్వంను తగ్గించడం, బడుగు బలహీన వర్గాల సుస్థిరాభివృద్ధికి కృషి చేయడం కొరకు ప్రభుత్వాలు పాటు పడాలని అని అన్నారు. కార్యక్రమం అనంతరం అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులను అందజేశారు . ఈ కార్యక్రమంలో డిస్టిక్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ జెల్ శిరీష, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, అనుబోస్ ఇంజినీరింగ్ కాలేజ్ చైర్మన్ డాక్టర్ భరత్ కృష్ణ, కాలేజ్ డైరెక్టర్ టి.అవని, కరెస్పాండెంట్ డి.రామారావు, పాల్వంచ పెద్దమ్మ తల్లి గుడి ఈవో రజని కుమారి, లైన్స్ క్లబ్ ట్రెజరర్ ఎండి రంజాన్ అలీ, కొత్తగూడెం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు అనుబ్రోలు రాంప్రసాదరావు, న్యాయవాది మెండు రాజమల్లు కళాశాల విద్యార్థినిలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కంపెనీ లెవెల్ క్రికెట్ లీగ్ మ్యాచ్ లలో కొత్తగూడెం, మణుగూరు ఏరియా టీం గెలుపు



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 06,**శనివారంన రుద్రంపూర్ ఏరియాలోని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్ నందు జరుతున్న మ్యాచ్ లో గతంలో డైరెక్టర్ (పా, ఫైనాన్స్) గా విధులు నిర్వహించిన జే. పవిత్రన్ కుమార్ కుమార్ 2017లో ఈ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు అప్పటి నుండి ఇప్పటివరకు ఈ టోర్నమెంట్ కంటిన్యూ అవుతూ వస్తుంది సింగరేణి పై ఉన్న మక్కువతో జరుగుతున్న మ్యాచ్ లో గతంలో డైరెక్టర్ (పా, ఫైనాన్స్) గా విధులు నిర్వహించిన జే. పవిత్రన్ కుమార్ ఆడారు. సింగరేణి ఎగ్జిక్యూటివ్ లకు కంపెనీ లెవెల్ క్రికెట్ లీగ్ మ్యాచ్ లలో భాగంగా బెల్లంపల్లి రీజియన్ మరియు కొత్తగూడెం, మణుగూరు ఏరియా టీమ్ ల మధ్య జరిగిన మ్యాచ్ లో కొత్తగూడెం , మణుగూరు ఏరియా టీమ్ 20 ఓవర్ లకు నిర్దేశించిన 166 టార్గెట్ ను 6 వికెట్ల తేడాతో గెలుపొంధారు అలాగే రెండవ మ్యాచ్ రామగుండం రీజియన్ మరియు కార్పోరేట్, ఇల్లందు ఏరియా టీమ్ ల మధ్య జరుగుతుంది మొదట బ్యాటింగ్ చేసిన రామగుండం రీజియన్ టీమ్ 20 ఓవర్ లకు 126 పరుగులు చేశారు కార్పోరేట్, ఇల్లందు ఏరియా టీమ్ 6 వికెట్ ల తేడా తో గెలుపొందారు.

# ఆరు గ్యారంటీల అమలు కోసమే ఈ ప్రజా పాలన





● ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి
● బాన్సువాడ నియోజకవర్గం అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం
● ప్రతి లబ్ధిదారులకు ఆరు గ్యారంటీగా అందజేస్తాం
● కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల వద్దకే అధికారులు వస్తారు
● రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**సీ కే న్యూస్ ప్రతినిధి,కొల్లాపూర్:**ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు కోసమే ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించిందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు నిజామాబాద్ జిల్లా బాన్సువాడ శాసనసభ నియోజకవర్గం పరిధిలోని కోటగిరి మండలం కొత్తపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన ప్రజా పాలన సభకు మంత్రి జూపల్లి ముఖ్య అతిథిగా హాజరయ్యారు అభయ హస్తం గ్యారంటీలకు సంబంధించి ప్రజల నుండి ఆయన దరఖాస్తులు స్వీకరించారు. ముందుగా గ్రామస్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకెళ్తోందని ఆయన అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సదుపాయం అందుబాటులోకి తెచ్చామని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచామని గుర్తు చేశారు. మిగతా హామీలను సైతం నెరవేర్చాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగిందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే శ్రమ లేకుండా అధికారులే ప్రజల వద్దకు వచ్చి దరఖాస్తులు స్వీకరించేలా ప్రజా పాలన ద్వారా ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజల చెంతకే తెచ్చామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారెంటీల ద్వారా తప్పక లబ్ధి చేకూరుస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రజలకు భరోసా కల్పించారు. నిజానికి ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ గడచిన తొమ్మిదిన్నర సంవత్సరాలలో అస్తవ్యస్త పాలన కారణంగా అప్పుల కుప్పగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు
7 లక్షల కోట్ల రూపాయల మేర అప్పుల ఊబిలో కూరుకుపోయినందున సాలీనా 40 వేల కోట్ల రూపాయల వడ్డీ చెల్లించాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. అయినప్పటికీ, ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తప్పనిసరిగా నెరవేర్చడమే తమ ప్రభుత్వ ధ్యేయమని మంత్రి స్పష్టం చేశారు. రూ.500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు ఏటా 15 వేల రూపాయల రైతు బంధు, భూమిలేని వ్యవసాయ కూలీలకు సాలీనా రూ. 12,000 అందించడం తదితర వాగ్దానాలను దశలవారీగా నెరవేర్చేలా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతోందన్నారు. ఇందులో భాగంగానే ప్రజా పాలన ద్వారా స్వీకరించిన దరఖాస్తులను ఆన్లైన్లో నిక్షిప్తం చేయిస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పక లబ్ధి చేకూరుస్తామని హామీ ఇచ్చారు. ఆరు గ్యారంటీల అమలు విషయంలో ప్రజలు ఎవరు నిరాశ నిస్పృహలకు గురికావాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. నాలుగు కోట్ల మంది ప్రజలు సంఘటితమై 60 ఏళ్ల సుదీర్ఘ ఉద్యమం ద్వారా సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆశయాలు నెరవేర లేకపోయాయని మంత్రి జూపల్లి ఆవేదన వెలిబుచ్చారు. వందలాది మంది యువకుల ఆత్మ బలిదానాలకు చలించి ఆనాటి యూపీఏ చైర్ పర్సన్ హోదాలో సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ కలను సాకారం చేశారని ఆయన మరోసారి గుర్తు చేశారు. కానీ గత ప్రభుత్వ హయాంలో నీళ్లు, నిధులు, నియామకాలలో తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలకు అన్యాయమే ఎదురైందని ఆక్షేపించారు. అందుకే ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు తమ ప్రభుత్వానికి పట్టం కట్టారని ఆయన అన్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా తమ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని, ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలనే ప్రజల ఆకాంక్ష నెరవేరుతుందని స్పష్టం చేశారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు అంకితభావం, సమన్వయంతో పనిచేస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించడం ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని మంత్రి హితవు పలికారు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, ప్రజలందరి సహకారంతో జిల్లా ఇంచార్జి మంత్రి దిశా నిర్దేశానికి అనుగుణంగా జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించగలిగామని జిల్లా యంత్రాంగం తరఫున సభాముఖంగా కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని 530 గ్రామపంచాయతీలు, 146 మున్సిపల్ వార్డులలో ఎలాంటి ఇబ్బందులకు ఆస్కారం లేకుండా ప్రజా పాలన సభలు సజావుగా కొనసాగాయని అన్నారు. ప్రతీ చోట ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి, శుక్రవారం సాయంత్రం నాటికే జిల్లా వ్యాప్తంగా 4.30 లక్షల దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని వివరించారు. చివరి రోజైన శనివారం కూడా దరఖాస్తులు స్వీకరించామన్నారు. సేకరించిన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేసే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, రానున్న పది రోజుల్లో ఈ ప్రక్రియను పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, డీ పీ ఓ జయసుధ, బోధన్ ఆర్డీఓ రాజా గౌడ్, తహశీల్దార్ ప్రభాకర్, గ్రామ సర్పంచ్ భారతి, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టరుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కూనంనేని



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 06,** కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబ శివరావు, సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా జిల్లా కలెక్టర్ ప్రియాంక అలాను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఆమెకు పుష్ప గుచ్చాన్ని అందించి జన్మదిన శుభాకాంక్షలతో పాటు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలు, ప్రజాపాలన గ్రామసభలు విజయవంతంగా నిర్వహించడం పట్ల అభినందనలు తెలిపారు. అనంతరం నియోజకవర్గంతో పాటు జిల్లాలోని పలు సమస్యలు, అంశాలపై చర్చించారు. ఇటీవల పేదలకు పంపిణీ చేసిన ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, నిర్వాసితులకు కేటాయించిన స్థలాల కేటాయింపు ప్రక్రియ త్వరిత గతిన పూర్తిచేసి లబ్దిదారులకు అందించాలని కోరారు, పెండింగులో వున్న ఆర్ఆర్ ప్యాకేజీలు అందించాలని, ప్రైజెక్టులు త్వరితగతిన పూర్తిచేసే విదంగా చర్యలు చేపట్టాలని కోరారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన రోహిత్ రాజు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 06,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన ఎస్పీగా బి.రోహిత్ రాజు బాధ్యతలు చేపట్టారు.శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయానికి చేరుకున్న రోహిత్ రాజు ఎస్పీ డా.వినీత్.జి నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు పోలీస్ అధికారులు నూతన ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు.
2018 బ్యాచ్ నకు చెందిన ఐపీఎస్ అధికారి రోహిత్ రాజు ప్రస్తుతం హైద్రాబాద్ సిటీ సౌత్ ఈస్ట్ జోన్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ)గా విధులు నిర్వర్తిస్తూ భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీగా బదిలీ అయ్యారు. గతంలో భద్రాచలం ఏఎస్పీగా పని చేస్తూ పదోన్నతిపై గ్రేహౌండ్స్ ఏస్పీగా బదిలీ అయ్యారు. 2023 నవంబర్ నెలలో సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీగా బదిలీ అయ్యారు.ప్రభుత్వ ఉత్తర్వుల నేపథ్యంలో ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు.

# ఫైనల్ లో తలపడనున్న ఖమ్మం, భద్రాచలం జట్లు.




నెహ్రూ కప్ ముగింపు వేడుకకు సర్వం సిద్ధం

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 06,**నెహ్రూ కప్ ముగింపు వేడుకకు సర్వం సిద్ధమైంది. ఆదివారం ఖమ్మం, భద్రాచలం జట్లు ఫైనల్ పోర్ లో తలపడనున్నాయి. భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో జరుగుతున్న 28వ నెహ్రూ కప్ తాళ్లూరి భారతీదేవి స్మారక అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్లో శనివారం జరిగిన సెమిఫైనల్ పోటీల్లో ఖమ్మం జట్టు, భద్రాచలం జట్టు గెలుపొంది ఫైనల్ లో ప్రవేశించాయి. మ్యాచ్ లో చందు లెవెన్ జట్టు పై మాస్టర్స్ లెవెన్ (ఖమ్మం) జట్టు ముందుగా బ్యాటింగ్ చేసి నిర్ణీత 20 ఓవర్లలో 157 పరుగులు చేసారు. మాస్టర్స్ జట్టులోని షబ్బు 37 బంతుల్లో 45 పరుగులు, ఠాగూర్ 22 బంతుల్లో 22 పరుగులు చేసారు. 158 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన చందు లెవెన్ భద్రాచలం జట్టు 18.3 ఓవర్లలో 130 పరుగులు చేసి ఓటమి పాలయ్యారు. ఈ జట్టులోని సిద్దు నాయక్ 39 బంతుల్లో 7 ఫోర్ల సాయంతో 49 పరుగులు చేశాడు. చందు లెవెన్ జట్టుకు చెందిన బౌలర్లు మహి, సమీర్ పాషా చెరో 3 వికెట్లు, మాస్టర్స్ జట్టు లోని మహేష్ చౌదరి 3 వికెట్లు తీశారు. ఈ మ్యాచ్ లో మంచి ప్రతిభ కనబరిచిన సిద్దు నాయక్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును డా.పాల్ రాజ్ ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ వి. వరలక్ష్మి సాయిరాం అందజేశారు.
మ్యాచ్లో బెస్ట్ క్రికెట్ అకాడమీ భద్రాచలం వైఎంసిసి ఇల్లెందు జట్ల మధ్య హోరాహోరీ పోరు జరిగింది.
ముందుగా బ్యాటింగ్ చేసిన వై ఎం సి సి ఇల్లందు జట్టు నిర్ణీత 19.5 ఓవర్లలో 108 పరుగులు సాధించారు. ఈ జట్టు లోని ప్రధ్యుమ్న 43 బంతుల్లో 32 పరుగులు చేశారు. 109 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన బెస్ట్ క్రికెట్ అకాడమీ భద్రాచలం జట్టు 13 ఓవర్ల లో మూడు వికెట్ల నష్టానికి 112 పరుగులు సాధించి ఫైనల్లో ప్రవేశించారు. ఈ జట్టులోని సందీప్ గౌడ్ 20 బంతుల్లో 33, తేజ 36 బంతుల్లో 32 పరుగులు సాధించారు. తేజ బౌలింగ్ లో కూడా మంచి ప్రతిభ కనబరిచి రెండు వికెట్లు తీయడంతో అతనిని మేన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు వరించింది. ఈ అవార్డును భద్రాచలంలోని ఐటీసీ బిపిఎల్ ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ చేతుల మీదుగా ఇచ్చారు . ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి,ప్రధాన కార్యదర్శి ఎం. నాగార్జున, కన్వీనర్ ఎస్ కే సలీమ్, కోశాధికారి కుంచాల సదానందం ( సిద్దు ) గౌరవ సలహాదారులు ఎస్కె అజీమ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు గుమ్ములూరు శ్రీనివాసరావు, బాలమురళీకృష్ణ,పి. తిరుమల రావు,చందు, రామకృష్ణ, పాషా,లల్లూ, శేషుబాబు,శ్రీను, ఏ బిక్షంరావు, వర్మ తదితరులు పాల్గొన్నారు.
ఆదివారం ఉదయం ఫ్రెండ్లీ మ్యాచెస్ లో భాగంగా దేవస్థానం జట్టు, పోలీస్ లెవెన్ జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరగనుంది. అనంతరం ఖమ్మం, భద్రాచలం జట్ల మధ్య నెహ్రూ కప్ ఫైనల్ మ్యాచ్ ప్రారంభమవుతుందని నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి తెలిపారు.

# దేశవ్యాప్తంగా సింగరేణి సోలార్ !!







- సంయుక్త భాగస్వామ్య ప్రాజెక్టులు చేపట్టేందుకు ప్రణాళికలు.
- రాష్ట్రవ్యాప్తంగా జలాశయాలు, కాలువలపై సోలార్ ప్లాంట్ల ఏర్పాటు.
- మూడు నెలల్లో మొదటి దశలో మిగిలిన 76 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల ఏర్పాటు పూర్తి.
- త్వరలోనే 800 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ కు టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలి.
- సింగరేణి థర్మల్, సోలార్ పై సమీక్షలో ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 6,**సింగరేణి కాలరీస్ బొగ్గు ఉత్పత్తితోపాటు థర్మల్, సోలార్ రంగంలోనూ విజయవంతంగా అడుగుపెట్టిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా సోలార్ రంగంలో ఉండే అవకాశాలను అందిపుచ్చుకోవాలని సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. ముఖ్యంగా సంప్రదాయేతర ఇంధన వనరులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఇతర రాష్ట్రాల్లో సోలార్ ప్రాజెక్టులు చేపట్టాలని అధికారులకు సూచించారు. సింగరేణి థర్మల్, సోలార్ విద్యుత్ సమీక్ష సమావేశంలో ఆయన సంబంధిత అధికారులతో సమగ్రంగా చర్చించారు. రాజస్థాన్, గుజరాత్, కర్ణాటక తదితర రాష్ట్రాల్లో సోలార్ రంగంలోకి అడుగుపెట్టి కమర్షియల్ ప్రాజెక్టులు చేపట్టేందుకు అధ్యయనం చేయాలని, వీలైతే సంయుక్త భాగస్వామ్య ప్రాజెక్టు(జాయింట్ వెంచర్)లు చేపట్టాలని ఆదేశించారు. దీనిపై త్వరలోనే అధికారుల బృందం ఆయా రాష్ట్రాల్లో పర్యటించి సమగ్ర అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలన్నారు. అదే సమయంలో సింగరేణి కాలరీస్ మొదటి దశలో నిర్దేశించుకున్న 300 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల లో మిగిలి ఉన్న 76 మెగావాట్ల ప్లాంట్లను మార్చి నెలాఖరు లోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సింగరేణి సోలార్ ప్రాజెక్టులకు పూర్తి సహకారం అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని.. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ జలాశయాల పై సోలార్ ప్లాంట్ల ఏర్పాటుతో పాటు కాలువలపైనా ప్లాంట్ల ఏర్పాటు దిశగా ప్రణాళికలు రూపొందించాలన్నారు.

రెండో దశలో కంపెనీవ్యాప్తంగా 232 మెగావాట్ల ప్లాంట్లను చేపడుతున్నట్లు డైరెక్టర్(ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు వివరించగా.. ఇందుకు అవసరమైన టెండర్ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ సూచించారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేయగలిగితే సంస్థ విద్యుత్ అవసరాలను సోలార్ ప్లాంట్ల ద్వారానే తీర్చుకోగలుగుతామని.. తద్వారా తొలి జీరో ఎనర్జీ బొగ్గు కంపెనీగా గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సోలార్ ప్లాంట్ల పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

సింగరేణి థర్మల్ ప్లాంట్ ఆవరణలో ఏర్పాటు చేయనున్న 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ థర్మల్ ప్లాంట్ టెండర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో 12 శాతం ఇంధన అవసరాలను సింగరేణి థర్మల్ ప్లాంట్ ద్వారా తీర్చగలుగుతున్నామని, ఈ 800 మెగావాట్ల ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హామీ ఇచ్చినట్లు తెలిపారు. సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ అవరణలో 700 కోట్ల రూపాయలతో చేపడుతున్న ఫ్లూ గ్యాస్ డిసల్ఫరైజేషన్ ప్లాంట్ పనుల పురోగతిని ఈ సందర్భంగా సీఎండీ అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి సకాలంలో ఈ ప్లాంట్ను పూర్తి చేయాలని ఆదేశించారు.

ఇప్పటికే పూర్తయిన 224 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల తో 852 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగిందని.. 1200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం ద్వారా 60521 మిలియన్ యూనిట్ల విద్యుత్ను గ్రిడ్కు అనుసంధానం చేయడం జరిగిందని అధికారులు వివరించారు. సమావేశంలో డైరెక్టర్(ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు , చీఫ్(ఓ అండ్ ఎం) జె.ఎన్.సింగ్, జీఎం(సోలార్)జానకీ రామ్, జీఎం(సివిల్) సూర్యనారాయణ, చీఫ్(పవర్) విశ్వనాథ రాజు, ఏజీఎం సుధాకర్, ఏజీఎం(ఈ అండ్ ఎం) కొండారెడ్డి శ్రీనివాసులు, ఏజీఎం(సివిల్) కె.ఎస్.ఎన్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన సూపర్డెంట్...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 06,**

జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో నూతనంగా భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన బిరుదురాజు రోహిత్ రాజును భద్రాచలం సబ్ జైల్ సూపర్డెంట్ జిడుగు. ఉపేందర్ మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. 2018వ బ్యాచ్ కు చెందిన ఐపీఎస్ అధికారి రోహిత్ రాజ్ 2020లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే శిక్షణ పూర్తిచేసుకున్నారు. అనంతరం కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం ఏఎస్పీగాను పనిచేశారు. భద్రాచలం నుండి బదిలీ అయిన తరువాత గ్రేహౌండ్స్ శిక్షణకు వెళ్ళారు. అక్కడి నుంచి హైద్రాబాద్ సిటీ సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీగా విధులను నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన పోలీస్ అధికారుల బదిలీలలో భాగంగా రోహిత్ రాజ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీగా నియమితులైన విషయం విధితమే. ఈ నేపథ్యంలో శనివారం ఆయన జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పలువురు సీనియర్ అధికారులు శుభాకాంక్షలు తెలపగా, భద్రాచలం సబ్ జైల్ సూపర్డెంట్ సైతం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కుటుంబ పాలన పోయి ప్రజా పాలన వచ్చే

- దొరికా కాడికి దోచుకున్న తప్ప అభివృద్ధి పట్టించుకోని గత ప్రభుత్వం
- ఇది మా అత్తగారి ఊరు దీని అభివృద్ధిలోకి తెస్తా
- పాపిరెడ్డి గూడ గ్రామంలో తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి ఆధ్వర్యంలో గజమాలతో భారీ జయహొత్సవ ర్యాలీ
- పాపిరెడ్డి కూడా ప్రజా పాలన ముగింపు సభలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




**శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జనవరి 6:( సీకే న్యూస్ )**

షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట్ మండలంలోని పాపిరెడ్డి గూడ గ్రామంలో కేశంపేట జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి ఆధ్వర్యంలో గజమాలతో స్వాగతం పలికి భారీ విజయోత్సవ ర్యాలీ తీయడం జరిగింది. విజయోత్సవ ర్యాలీ అనంతరము గ్రామ సచివాలయంలో ప్రజా పాలన కార్యక్రమంలో చివరి రోజు ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.ఎమ్మెల్యే మాట్లాడుతూ కుటుంబ పాలన పోయి ప్రజా పరిపాలన వచ్చింది దొరికా కాడికి దోచుకున్న తప్ప అభివృద్ధి పట్టించుకోని గత ప్రభుత్వం ఇప్పుడు కుల కుతంత్రాలు లేని కొత్త సమాజాన్ని తీసుకొస్తామని అన్నారు. ప్రభుత్వ పథకాల కోసం మీరు ఏ అధికారి చుట్టూ తిరగనవసరం లేకుండా ఉండాలనే ఈ ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలలోకి తీసుకోనివచమని అన్నారు. ఇందిరమ్మ రాజ్యమే లక్ష్యంగా నమ్మి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చినందుకు ప్రతి ఒక్కరికి చేతులు ఎత్తి నమస్కరిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, కేశంపేట జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి, పాపిరెడ్డి గూడ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, కేశంపేట జెడ్పిటిసి వెంకట్రాంరెడ్డి, కేశంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వీరేశం, బాబర్ ఖన్, బింది తిరుపతిరెడ్డి, గ్రామ ప్రజలు మరియు అధిక సంఖ్యలో మండల కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేముల్ నర్వ గ్రామ శివారులోగల లంబయ్య గుట్ట పై వైభవంగా శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణోత్సవం

- గుడి ఆవరణలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతలు
- ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్
- అనంతరం అన్నదాన కార్యక్రమం

**శేఖర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జనవరి 6( సి.కె న్యూస్ )**

కేశంపేట:మండల పరిధిలోని వేముల్ నర్వ గ్రామ శివారులోగల లంబయ్య గుట్టపై వెలసిన శ్రీవేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం స్వామివారి కళ్యాణం ఉత్సవ కార్యక్రమాన్ని చాలా ఘనంగా నిర్వహించారు. అలాగే ఈ దేవాలయ ఆవరణలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాలు వేద పండితుల మంత్రోచ్ఛిరణలతో నిర్వహించిన కళ్యాణోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించారు. అనంతరం కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ కుమార్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి,గ్రామ సర్పంచ్ మంజుల మల్లేష్,ఉప సర్పంచ్ జ్యోతి నాయకులు పల్లె ఆనంద్ కుమార్,గోపాల్, మనోహర్ గౌడ్,ఆనంద్ కుమార్ రెడ్డి,గిరి యాదవ్,కరుణాకర్ రెడ్డి,గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 22 తేది వరకు ఓటర్ దరఖాస్తు చేయడానికి అవకాశం ఉంది.

తెలిపిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 06,**శనివారం జిల్లా ఓటర్ల ముసాయిదా జాబితాను ప్రకటించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక. ముసాయిదా ఓటరు జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే నిర్దేశిత ప్రొఫార్మాలో తెలియచేయాలని సూచించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని ఐదు నియోజకవర్గాలైన పినపాక, ఇల్లందు, కొత్తగూడెం, అశ్వారావుపేట, భద్రాచలం నియోజక వర్గాలలో మొత్తం 972858 మంది ఓటర్లు న్నట్లు ఆమె చెప్పారు. 474520 మంది పురుషులు, 498290 మంది స్త్రీలు, 48 మంది థర్డ్ జండర్స్, 34 మంది, ఎన్నారైలు 53 మంది, సర్వీస్ ఓటర్లు 728 మంది ఉన్నట్లు చెప్పారు. ముసాయిదా ఓటరు జాభితాను ప్రతి ఓటరు పరిశీలించి అబ్యఅంతరాలు, తప్పులు, సవరణలు, జాబితాలో ఉన్నటువంటి ఆక్షేపణల అబ్యంత రాలపై ఈ నెల 22వ వరకు దరఖాస్తు చేయడానికి అవకాశం ఉన్నట్లు చెప్పారు. నిర్దేశించిన గడువులోగా వచ్చిన అబ్యంతరాలను క్షేత్ర స్థాయిలో విచారణ నిర్వహించి ఫిబ్రవరి 2 వరకు పూర్తి చేసి ఫిబ్రవరి 8వ తేదిన తుది ఓటరు జాబితాను ప్రకటిస్తామని చెప్పారు. ప్రకటించిన ముసాయిదా ఓటరు జాబితాను పరిశీలించి నూతన ఓటరు నమోదుకు ఫారం-6, తప్పోప్పుల సవరణకు ఫారం-8, ఓటరు జాబితాలోని పేర్ల పై ఆక్షేపణలు, వలస వెళ్లిన, మరణించిన వారి వివరాలు తెలపడానికి ఫారం-7 లో వివరాలు అంద చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు మంచన మల్లేశంకు పితృవియోగం.



**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 06 :**యాదాద్రి భువనగిరి జిల్లా నియోజకవర్గం కేంద్రమైన ఆలేరు పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు మంచన.మల్లేశం తండ్రి ప్రముఖ వ్యాపారి మంచన కృష్ణమూర్తి (80)గుప్తా శనివారం అనారోగ్యం కారణంగా స్వర్గస్తులైనారు.వారికి ఆలేరు జర్నలిస్టుల సంఘం, యాదాద్రి భువనగిరి జిల్లా జర్నలిస్ట్ ల తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఎండి జాంగిర్. ఎండి కుర్షిద్. పాషా.తిరినగరి.శ్రీనివాస్. కొంతం.సిద్ధార్థ. కుల్ల సిద్దులు. సీస. సాయికుమార్. పోతుగంటి.సంపత్. భాను గౌడ్ ల తో పాటువివిధ పత్రికల జర్నలిస్ట్ లు ప్రజాప్రతినిధులు,రాజకీయ నాయకులు,అధికారులు తదితరులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలు అందించిన దరఖాస్తులను జాగ్రత్తగా ఆన్ లైన్ చేయాలి....





జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే

**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 06:**అభయ హస్తం ఆరు గ్యారెంటీల పథకం లబ్దికోసం ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలు అందించిన దరఖాస్తులను జాగ్రత్తగా ఆన్ లైన్ చేయాలని జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే అధికారులకు సూచించారు.శనివారం నాడు ఆయన గుండాల, మోత్కూరు, ఆత్మకూర్ ఎం. మండల అభివృద్ధి అధికారి కార్యాలయాలలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు నిర్విహిస్తున్న ప్రజాపాలన దరఖాస్తుల ఆన్ లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించాలని, దరఖాస్తులో పేర్కొన్న వివరాలను మాత్రమే ఆన్లైన్ నమోదు చేయాలని, నమోదు అనంతరం ప్రీవ్యూ చూసి సబ్మిట్ చేయాలని, సబ్మిట్ చేసిన తరువాత వచ్చే నెంబరును దరఖాస్తు మీద తప్పనిసరిగా వ్రాయాలని సూచించారు.ఆన్ లైన్ నమోదును తరచూ పరిశీలిస్తుండాలని, ఆన్లైన్ పూర్తి అయిన దరఖాస్తులను జాగ్రత్తగా భద్రపరచాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమాలలో సంబంధిత మండల స్పెషల్ ఆఫీసర్లు వెంకటేశ్వరరావు,యాదయ్య, రాజారాం,తహశీలుదార్లు జలకుమారి,రాంప్రసాద్, పార్ధసింహరెడ్డి,ఎంపిడిఓలు శ్రీనివాస్, మనోహరరెడ్డి, నిరంజన్, అధికారులు ఉన్నారు.

## ఎరుపు రంగులో తమన్నా భాటియా హాట్ వైబ్స్



# బింబిసార 2.. ఎంతవరకు వచ్చిందంటే..



నందమూరి కళ్యాణ్ రామ్ కెరియర్ లోనే బిగ్గెస్ట్ హిట్ గా నిలిచిన సినిమాల్లో 'బింబిసార' ముందు వరుసలో ఉంటుంది. సుమారు ఆరేళ్లుగా వరుస ఫ్లాప్స్ తో సతమతమవుతున్న కళ్యాణ్ రామ్ కి ఈ సినిమా భారీ కం బ్యాక్ ఇచ్చి కళ్యాణ్ రామ్ కెరియర్ ని నిలబెట్టింది. కమర్షియల్ గాను ఈ సినిమా భారీ సక్సెస్ అందుకుంది. వశిష్ట అనే డెబ్యూ డైరెక్టర్ ఈ సినిమాని తెరకెక్కించారు. పీరియాడికల్ బ్యాక్ డ్రాప్ లో రూపొందిన ఈ సినిమాలో కళ్యాణ్ రామ్ తన నటనతో అదరగొట్టాడు.

కాగా ఈ సినిమా సమయంలోనే 'బింబిసార' పార్ట్ 2 ఉంటుందని కళ్యాణ్ రామ్ ప్రకటించారు. అయితే ఈ ప్రాజెక్ట్ నుంచి దర్శకుడిగా వశిష్ట తప్పుకున్నారు. ప్రస్తుతం అతను మెగాస్టార్ చిరంజీవితో సోషియో ఫాంటసీ సినిమా చేస్తున్నారు. ఆ తర్వాత కూడా రామ్ చరణ్, రజనీకాంత్ లాంటి స్టార్ హీరోలతో బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్ట్ ని సెట్ చేసుకుంటున్నాడు. దీన్నిబట్టి వశిష్ట కళ్యాణ్ రామ్ కు అందుబాటులో లేడనే విషయం స్పష్టం అవుతుంది. అందుకే బింబిసార పార్ట్ 2 కోసం అనిల్ పాడూరిని దర్శకుడిగా ఎంచుకున్న కళ్యాణ్ రామ్ ప్రస్తుతం కథని రెడీ చేసే పనిలో ఉన్నారు. మరోవైపు వశిష్ట కూడా బింబిసార 2 కథని రెడీ చేసినట్టు టాక్ వినిపిస్తోంది. బింబిసార చేస్తున్నప్పుడే వశిష్ట దగ్గర పార్ట్2 ఆలోచన ఉందట. దాన్ని ఇప్పుడు పూర్తి స్థాయిలో డెవలప్ చేసినట్లు సమాచారం.

అటు కళ్యాణ్ రామ్ కూడా తన టీం తో బింబిసార 2 కథను రెడీ చేయిస్తున్నాడు. రెండు నెలల్లో స్క్రిప్ట్ పూర్తిస్థాయిలో సిద్ధమవుతోంది. నిజానికి వశిష్ట కూడా 'బింబిసారా 2' కథని కళ్యాణ్ రామ్ కోసమే రెడీ చేశాడు. కానీ ఇప్పుడు వీళ్లిద్దరి మధ్య కాస్త గ్యాప్ వచ్చినట్లు అర్థమవుతుంది. కళ్యాణ్ రామ్ పిలిచి బింబిసార 2 కథ రెడీ చేయమని చెబితే ఇప్పటికీ వశిష్ట సిద్ధంగానే ఉన్నాడు. కానీ కళ్యాణ్ రామ్ మాత్రం తన సొంత టీం తో కథ తయారు చేసుకుంటున్నాడు.

కళ్యాణ్ రామ్ టీమ్ కథ తీసుకుంటే వశిష్ట తన కథలో చిన్న చిన్న మార్పులు చేసి మరో హీరోతో సినిమాని తెరకెక్కించినా ఆశ్చర్యపోనక్కర్లేదు. ఏదేమైనా ఒకేసారి ఒకే సినిమాకి రెండు చోట్ల కథలు సిద్ధమవుతుండడం బహుశా అది 'బింబిసార' విషయంలోనే జరిగి ఉంటుంది. ఇక కళ్యాణ్ రామ్ తాజాగా నటించిన 'డెవిల్' ఈనెల 29న విడుదల కాబోతోంది. పీరియాడికల్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కిన ఈ సినిమాలో కళ్యాణ్ రామ్ బ్రిటిష్ సీక్రెట్ ఏజెంట్ గా కనిపించబోతున్నాడు.

# 5 పదుల వయసు దాటినా అబ్బా అనిపించే అందం



తెలుగు అమ్మాయిలు హీరోయిన్ గా ఆఫర్లు దక్కించుకోవడమే ఇప్పుడు చాలా పెద్ద టాస్క్. అలాంటిది ఒక తెలుగు అమ్మాయి స్టార్ హీరోలకు జోడీగా హీరోయిన్ గా నటించి, టాలీవుడ్ నుంచి బాలీవుడ్ లో అడుగు పెట్టి, అక్కడ కూడా స్టార్ గా వెలుగు వెలిగింది. ఆమె ఎవరో కాదు సీనియర్ హీరోయిన్ టబు. అయిదు పదుల వయసు దాటినా కూడా ఇంకా సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉన్న టబు, పాతికేళ్ల క్రితం ఎంత అందంగా అయితే ఉందో ఇప్పుడు కూడా అంతే అందంగా చూడగానే అబ్బా అనిపించేంత అందంగా ఉంది అంటూ తాజా ఫోటోలను చూస్తే అనిపిస్తోంది.

సోషల్ మీడియాలో రెగ్యులర్ గా టబు అందమైన ఫోటోలు వైరల్ అవుతూనే ఉన్నాయి. ఎప్పటిలాగే టబు అందాల ఫోటోలు కన్నుల విందు చేస్తున్నాయి. 52 ఏళ్ల వయసులో ఇంత అందంగా ఉండటం కేవలం టబు కి మాత్రమే చెల్లింది అంటూ ఆమె ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుత హీరోయిన్స్ మూడు పదుల వయసులో లేదా నాలుగు పదుల వయసులోనే కనిపించకుండా పోతున్నారు. చాలా మంది బొద్దుగా, అందం కోల్పోయి కనిపిస్తూ ఉన్నారు. అలాంటిది 52 ఏళ్ల వయసు టబు ఇంకా పాతికేళ్ల పడుచు అమ్మాయిలతో సమానమైన అందం ను కలిగి ఉందని ఈ ఫోటోలు చూస్తే అనిపిస్తోంది కదా..!

## శ్రీముఖి స్టైలిష్ లుక్స్



# దేవుడా.. ఏమీ ఈ అందం



అతిలోక సుందరి శ్రీదేవి అందానికి అప్పట్లో ఎంతటి వారు అయినా ఫిదా అయ్యేవారు. దేవ కన్య పాత్రలో నటిస్తే నిజంగా దేవకన్య నా అన్నంత అందంగా శ్రీదేవి మాట మరియు బాడీ లాంగ్వేజ్ ఉండేది. అందుకే అప్పట్లోనే శ్రీదేవి సౌత్ తో పాటు నార్త్ లో కూడా స్టార్ హీరోయిన్ గా నిలిచింది.

ఇప్పుడు ఆమె వారసురాలిగా జాన్వీ కపూర్ తన అందంతో ప్రేక్షకులను మెప్పిస్తోంది. తల్లి వారసత్వంతో ఇండస్ట్రీలో అడుగు పెట్టినా కూడా తన అందం మరియు అభినయంతో సొంతంగా ఇమేజ్ ను సొంతం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. హిందీలో ఇప్పటికే పలు సినిమాల్లో నటించి జాన్వీ కపూర్ కమర్షియల్ గా హిట్ కొట్టలేదు. కానీ ఇలాంటి అందమైన ఫోటో షూట్స్ కారణంగా స్టార్ హీరోయిన్ ల స్థాయిలో సోషల్ మీడియాలో పాపులారిటీని సొంతం చేసుకుంది అనడంలో సందేహం లేదు. తాజాగా జాన్వీ షేర్ చేసిన ఈ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. చీర ను విభిన్నంగా కట్టి, లాంగ్ లెగ్త్ ఫోటోలకు ఫోజ్ ఇచ్చిన జాన్వీ కపూర్ లుక్స్ కి ఫ్యాన్స్ మరియు నెటిజన్స్ వావ్ దేవుడా ఏమి ఈ అందం అన్నట్లుగా కామెంట్స్ చేస్తూ తెగ లైక్ చేస్తున్నారు.

ఇక జాన్వీ సినిమాల విషయానికి వస్తే బాలీవుడ్ లో హిట్ పడకున్నా కంటిన్యూగా సినిమాలు చేస్తూనే ఉంది. ఇక టాలీవుడ్ లో దేవర సినిమా తో ఎన్టీఆర్ కి జోడీగా నటించడం ద్వారా ఎంట్రీ ఇవ్వబోతుంది. ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ లో జాన్వీ ప్రస్తుతం పాల్గొంటోంది. మరో వైపు ఇలాంటి అందమైన ఫోటో షూట్స్ తో ఫ్యాన్స్ కి వినోదాన్ని పంచుతోంది.